
# బంగారు గాజులు

జిల్లెళ్ళ బాలాజీ



"...మావా, నాకు బంగారు గాజులు చేసుకోవాలనుంది..." చివరికి ఎలాగో నోరు తెరిచి మొగుణ్ణి అడిగింది గౌరి. తల వొంచుకొని అన్నం తింటున్న వెంకటేశులు తల పైకెత్తి పెళ్ళాం ముఖంలోకి చూశాడు. గౌరి కళ్ళల్లో ప్రతిబింబిస్తున్న కోరికను చూశాక అతడికి మరి కవణం మింగుడుపడలేదు. పెళ్ళై కాపరానికి వచ్చినప్పటి నుండి ఈ ఎనిమిదేళ్ళ కాలంలో -ఏదీ కావాలని అడగని గౌరి, ఈ రోజున అలా అడిగే సరికి అతడికి ఆశ్చర్యం కలిగింది. ప్రత్యేకించి ఇప్పుడు అడగడంలో గల-'అసలు కారణాన్ని' అతడు సులభంగానే గ్రహించాడు.


కథ

అప్రయత్నంగా అతడి చూపులు గౌరి కడుపు మీదికి మరలి అక్కడే ఆగిపోయింది.

మొగుడు అదేపనిగా తననలా చూస్తుండే సరికి–గౌరికి ఎక్కడలేని సిగ్గూ ముంచుకొచ్చింది.

''మ్మే, నీకు గాజులు ఏసుకోవాలనుందా? చేసుకోవాలనుందా?... ఏసుకోవాలనుకుంటే మటుకు నువ్వు మా పెద్దమ్మ నడుగు. లేదనకుండా ఆపాట్నే ఇస్తాది. తీసుకుని ఒక రెండు దినాలు ఏసుకో...'' చాలా సులభంగా జవాబిచ్చాడు వెంకటేశులు.

మొగుణ్ణి కొరకొర చూసింది గౌరి.

''ఎప్పుడూ వాళ్ళదీ వీళ్ళదీ అరువు తీసుకొనేదే గానీ, మనకని సొంతంగా ఏం ఉండాదీ? ఒక సామానా? ఒక నగనా?... ఇంకన్నా మందీ అని చెప్పేదానికి ఏదన్నా ఉండొద్దా?!...'' నిష్ఠూరంగానూ, అనునయంగానూ అంది గౌరి.

ఆమె మాటలు అతడి చేతగానితనాన్ని ఎత్తి చూపుతున్నట్టూ, అతడి అసమర్థతను సవాలు చేస్తున్నట్టూ అనిపించి, అతడికి ఎక్కడలేని కోపాన్నీ తెప్పించింది.

''మ్మే... నీ మొగుడు గవురుమెంట్‌లో పని చేస్తా ఉండాడు అనుకోనుండావా, ఎట్టా?... ఏదో ఆ బగమంతుడు ఈకాళ్లూ సేతులూ లచ్చనంగా ఇచ్చినాడు గాబట్టి, రొండు పూటలా ఈ కూడన్నా తింటా ఉండాము! లేకపోయుంటే, అడక్కతినే బతుకు అయ్యుండేది మంది? ఈ దినం ఎట్రా దేముడా తెల్లారబోతిందీని, ఓ నేను దిగులుపడి చస్తా ఉంటే దీనికి నగలు కావాలంట నగలు... దాని మూతి సూడండిరా ఎట్టుండాదో...'' కసురుకున్నాడు గౌరి మొగుడు.

మొగుడు అలా కోపంతో అనేసరికి మనసు కష్టపెట్టుకుంది గౌరి. తను మొదటిసారి తల్లిని కాబోతున్న ఈ సమయంతో తన చిరకాల వాంఛను మొగుడు తీరస్తాడనే పిచ్చి నమ్మకంతో దాన్ని బయట పెట్టింది.

కానీ, అతడు దాన్ని ఏమాత్రం గ్రహించకుండా అలా తిరస్కారంగా మాట్లాడేసరికి, కళ్ళలో నీళ్ళు తిరిగాయి గౌరికి.

''నాక్కూడా కోరికలుండాది...దినామూ పనికి పట్నం నడిచిపోయి రావాలంటే కాళ్ళు సచ్చిపోతా ఉండాది! ఒక సైకిలుంటే బాగుణ్ణు అనిపిస్తాది! మరి నేను ఎవుర్నిపోయి అడిగేది?'' ఉక్రోషంగా అన్నాడు వెంకటేశులు.

''ఎవుర్నన్నా నీకెందుకు మ్మే పోపి అడగాల? అడిగితే, గిడిగితే మా అత్తమామల్ని కదా అడగాల....''

''అడుగూ...'' వెటకారంగా అంది గౌరి.

''అయ్యో, ఆపాట్నే ఇందా నాయనా తీసుకోబో అంటూ ఇచ్చేయబోతారు. నోర్ముయ్యమ్మే, చాలు గానీ...

మీ వోళ్ళ కత నాకు తేల్దా ఏం? నా పెండ్లికి సూళ్ళే మీ బొగిసెంతో?... రేపు మూర్తం అనగా మీ నాయనొచ్చి నాసేతిలో మూడు సూర్లు పెట్టి–'నాయినా దీంట్లెనే చేతి గెడియారం తీసుకో, దీంట్లెనే గుడ్డలు తీసుకో, దీంట్లెనే అన్నీ సరిపెట్టుకో...' అని నా గెడ్డం పట్టుకుంటాడా?... మ్మే, నేను కాబట్టి నోరు మూసునోని నీ మెళ్ళో తాళి కట్టినాను. అదే వేరే వాళ్ళయ్యుంటే మీ మొగాన ఖారి వూసేసి తిరిగి చూడకుండా పోయుండేవాళ్ళు... నన్ను వొదిలెయ్ మ్మే... నేను పరాయి వాణ్ణి! నువ్వు సొంతం వాళ్ళ కడుపున పుట్టిన బిడ్డే కదా, నీకు ఏం చేసిచ్చినారు పెండ్లికి? అది చెప్పుముందు...'' అంటూ నిలదీశాడు వెంకటేశులు.

మొగుడు కోపంతో తన వాళ్ళను అన్ని మాటలన్నా ఊరుకొంది గౌరి. కారణం? అందులో నిజం నూటికి నూరు పాళ్ళూ ఉంది కనుక! నిజమే, తనకు పెళ్ళికని ప్రత్యేకంగా ఏమీ చేసివ్వలేదు. ఏదో జరిగిందంటే జరిగింది అన్నట్టుగా పెళ్ళి మాత్రం జరిపించేశారు.

''బంగారు గాజులు కావాలని నన్ను కాదు మ్మే అడిగేది, రేపు కనేదానికి పోతా ఉండావు చూడూ, ఆడ అడుగు! కూతురి పైన ఎంత మాత్రం ప్రేమ ఉండాదో అప్పుడు తెలస్తాది?!''

'నిజమే! తన వాళ్ళనే అడగాలి. వాళ్ళు తప్పకుండా తన కోరికనే తీరుస్తారు. బంగారు గాజుల చేతులతోనే, తను పుట్టే బిడ్డను మొగుడికి అందించాలని' నిశ్చయించుకుంది గౌరి.

రోజులు గడిచి, నెలలు నిండటంతో భార్యను పురిటికి అత్తడిరింటికి తీసుకొచ్చాడు వెంకటేశులు!

వాళ్ళు ఇంట్లోపలికి వచ్చాక గ్లాసుతో మంచినీళ్ళు ఇచ్చి కుశలప్రశ్నలు వెయ్యసాగింది– గౌరి వాళ్ళ అమ్మ తాయమ్మ.

కొంతసేపయ్యాక–

''ఇంకేం అత్తా, నేను బయలుదేరుదునా?... అంటూ లేచి నిలబడ్డాడు వెంకటేశులు.

''అప్పుడేనా? ఉండు నాయినా అన్నం తినేసి పోదువు? ఇప్పడొస్తివి, అప్పుడే ఇలబారతానంటా ఉండావు...'' అంది తాయమ్మ.

''లేదత్తా నేను పోవాల! ఈ రోజు పనికి పోనిదానికే మా పెద్ద మేస్త్రీరీ ఏమంటాడో ఏమో? రేపన్నా పనికి పోకబోతే ఎట్టా?... పొయ్యొస్తాను మ్మే... ఒళ్ళు జాగర్తగా జూసుకో...'' అంటూ గౌరితో చెప్పేసి తిరుగు ప్రయాణమయ్యాడు వెంకటేశులు.

'రాకరాక చాలా రోజుల తర్వాత అత్తగారింటికి వస్తే, కనీసం ఒక్క రాత్రైనా ఉండి, తన వాళ్ళను సంతోష పెట్ట వచ్చుకదా? ఛీఛీ, ఏం మనిషితను?... మొగుణ్ణి మనసులోనే ఈసడించుకుంది గౌరి.

ఆ రాత్రి– త్వరగా అన్నం తిని పడుకున్న గౌరికి ఏవో అరుపులు వినిపించటంతో చటుక్కున మెలకువ వచ్చింది.

ఎప్పుడొచ్చాడో తెలియదు కానీ, గౌరి వాళ్ళ నాన్న తాయమ్మను బండబూతులు తిడుతున్నాడు... తింటున్న గిన్నెను అమాంతం నేలకేసి కొట్టాడు. లేచి పోతూ పోతూ నీళ్ళగ్లాసునే కాలితో బలంగా తన్నాడు.

అన్నిటినీ గమనించి మౌనంగా వెళ్ళి మంచంపై పడుకుండిపోయింది గౌరి.

మరుసటిరోజు ఉదయాన్నే నిద్రలేచి పెరట్లోకెళ్ళింది గౌరి. ఆ సమయంలో – గొడ్లకు చెటుకు ఆకు తినిపిస్తోంది తాయమ్మ. దగ్గరకు వెళ్ళి ఓ గుంజకు ఆనుకుని నిలబడింది గౌరి. రెండు నిమిషాలాగి –

''అమ్మా... నాయిన తాగుతాడా? ఎప్పటి నుండమ్మా తాగడం నేర్చుకున్నాడు?!'' అంటూ అడిగింది. ఏమీ మాట్లాడకుండా మౌనం వహించింది తాయమ్మ.

''... సంపాదించిన దాంట్లో ఇంటికి ఏమన్నా ఇస్తా ఉండాడా లేదా?...'' కూతురు అలా అడిగేసరికి తాయమ్మకు కళ్ళలో గిర్రున నీళ్ళు తిరిగింది.



## సన్నబడ్డ కామ్నా జత్మలానీ

సన్నబడ్డ కరీనాను చూసి బాలీవుడ్ భామలే కాదు టాలీవుడ్ భామలు కూడా ఆశ్చర్యపోయారు. దానితో ఆగిపోకుండా ఆమెను అనుకరించడం మొదలుపెట్టారు. ఆ కోవలోకే తాజాగా కామ్నా జత్మలానీ పేరు చేరింది. దీనికోసం ఆమె చాలా వాటినే త్యాగం చేసిందంటున్నారు. ఆమెకు ఎంతో ఇష్టమైన చాక్లెట్లను కూడా తినడం మానేసింది. తీసుకునే ఆహారంలో కూడా కాలరీలను లెక్కచూసుకొని మరీ తింటోందట. అయితే ఎన్ని కిలోల బరువు తగ్గింది అన్నది మాత్రం ఇప్పటికీ సస్పెన్సే!

''చెప్పమ్మా...'' మళ్ళీ అడిగింది గౌరి.

''నేనేడ ఆ మొగోణ్ణి నమ్ముకోనుండాను తల్లీ, ఈ మూగ జీవాల్ని కదా నమ్ముకోనుండానే! ఇవే కదా మాకింత కూడ పెడతా ఉండాది!!'' అంటూ కుళ్ళి కుళ్ళి ఏడ్చింది తాయమ్మ.

మనుషులు మృగాలైనపుడు, మూగజీవాలు మనిషిని ఆదుకోవటం ఎంత విచిత్రం? పశువులు... మేకలు... కోళ్ళు లాంటి సాధు ప్రాణులు మనిషి మనుగడకు చేయూతనిస్తున్నాయి. ఎవరు నేర్పారు దానికి సహజీవనం?... ఎవరు తీర్చగలరు దాని ఋణం?

'మూగజీవాల్ని నమ్ముకొని బ్రతుకుతున్న వీళ్ళను, తన మనసులోని కోరికను తీర్చమని అడగటం ఎంతవరకూ ధర్మం?

తినడానికేమైనా దొరుకుతుందేమోనని దొంతుల్లో వెదుకుతున్న గౌరికి, ఆఖరి దొంతిలో ఓ గుండు చెంబుకు గుడ్డ చుట్టి ఉండటంతో దాన్ని బయటకు తీసి చూసింది.

ఆశ్చర్యంతో కళ్ళు జిగేల్‌మన్నాయి గౌరికి! కారణం?... అవి బంగారు గాజులు కావటమే!! వాటిని తీసుకొని అటూ ఇటూ తిప్పి చూడసాగింది.

ఇంతలో ఎవరో వస్తున్నట్టు అలికిడైతే చటుక్కున వెనక్కు తిరిగి చూసింది గౌరి.

అక్కడ తాయమ్మ నిలబడి ఉంది.

''అమ్మా, ఎక్కడిదిది?'' ఆతృతగా అడిగింది గౌరి.

''సరస్పతికని చేసింది!''

''మన సరస్పతికా?

ఔనన్నట్టు తల ఊపింది తాయమ్మ. విసురుగా వాటిని మళ్ళీ చెంబులో వేసి గుడ్డ కప్పింది గౌరి.

''గవురీ, నీ చెల్లెలు సరస్పతి సమర్తకొచ్చి పదేండ్లు అవతా ఉండాది. ఇంతవరుకూ దానికొక్క సమ్మందం కూడా కుదర్లేదు. వొచ్చినోళ్ళంతా దాని కుంటికాలును చూసి మాకొద్దని పోతా ఉంటే దానికి పెండ్లయ్యేదెట్టా చెప్పు?... కనీసం ఈ నగల్ని చూసైనా, ఎవురన్నా దాన్ని చేసుకోకపోతారాని ఆశతో దీన్ని చేయించినాను...''

శూలంతో తననెవరో పొడిచినట్లనిపించింది గౌరికి. ఏ ఆశతో వాళ్ళు ఆ బంగారు గాజుల్ని చేయించారో తెలిశాక కూడా దాన్ని తను ఆశించడం ఎంత అమానుషం?... తన మనసులోంచి ఆ కోరికనే పూర్తిగా తుడిచేసి తేలిగ్గా ఊపిరి పీల్చింది గౌరి.

ఆ తర్వాత రెండురోజులకు గౌరి ఊహించని ఓ సంఘటన జరిగిపోయింది. గౌరి తల్లి తాయమ్మ పిట్లగోడ మీదకెక్కి మునక్కాయలు కోస్తా ఉంటే కాలుజారి క్రిందపడి కాలు ఇరిగిపోయింది. దాంతో శాశ్వతంగా మంచానపడిపోయిన తల్లిని చూస్తోంటే గౌరికి కడుపు తరుక్కుపోసాగింది.

ఒక ప్రక్క నెలలు నిండుతోంటే గౌరి ఇలా డీలా-పడిపోయి ఉండటం గమనించి వొళ్ళు జాగ్రత్తగా చూసుకోమని తాయమ్మకన్నా గౌరికే ఎక్కువ ధైర్యం చెప్పసాగారంతా.

తాయమ్మ గౌరిని దగ్గరకు పిలిచింది:

''గవురీ, ఇంక నేను చాన్నాళ్ళు బతకనే తల్లీ... నా దిగులంతా మన సరస్పతి గురించేనే... దానికి నువ్వే ఎట్టైనా పెండ్లి చెయ్యాల... చెల్లికి పెండ్లి చేస్తానని నాకు మాటియ్యి గవరీ...''

''అట్టనే...'' గొంతు పెగల్చుకుని బదులిచ్చింది గౌరి.

''నా బంగారు తల్లే... నా తల్లి నన్నింతవరకూ ఏదీ కావాలని అడిగిందీ లేదు, ఈ పాపిష్టి జన్మ తీర్చిందీ లేదు!... అట్టాంటిది నా కోరికను తీరస్తానని మాటిస్తివిగదే!!... గవురీ ఈ జన్మలాగే ఇంకా ఏడేడు జన్మలెత్తినా నువ్వే నా కడుపున పుట్టాల తల్లీ...'' ఆనందబాష్పాలతో అంది తాయమ్మ.

''వొద్దమ్మా-వొద్దు! ఈ జన్మలో నువ్వు మాకుచేసిన సేవకు ఫలంగా నువ్వే నా కడుపున పుట్టమ్మా... అట్టయినా నీ రుణం తీర్చుకోనియ్యి...'' వెక్కి వెక్కి ఏడుస్తూ తల్లిని కావలించుకుంది గౌరి.

ఆ తర్వాత కొద్ది రోజులకంతా తాయమ్మ తనువు చాలించింది.

ఓ శుభముహూర్తాన గౌరి ఓ ఆడపిల్లకు జన్మనిచ్చింది. అందరూ తాయమ్మే మళ్ళీ పుట్టిందన్నారు. బిడ్డలో తన తల్లిని చూసుకొని గుండెలకు అదుముకొని ఏడ్చేది గౌరి.

ఓ రోజు సాయంత్రం...

బియ్యంలో రాళ్ళేరుతూ అరుగుమీద కూర్చొని ఉన్నారు అక్కాచెల్లెళ్ళిద్దరూ.

ఇంతలో వీధిలో ఒకామె- '' గాజులూ... గాజులూ.. గాజులు ఏసుకోండమ్మా గాజులూ...'' అంటూ అరుచుకుంటూ వెళుతోంది.

''మ్మో, గాజులామే... ఇట్రా!...'' అంటూ సరస్వతి పిలవవటంతో గబుక్కున తలెత్తి చెల్లెలి వైపు చూసింది గౌరి.

''ఏమ్మా, నేసుకుంటాదా?!'' దగ్గరకు వస్తూ అడిగింది గాజులామె.

''లేకపోతే ఊరికేనే నిన్నెందుకు పిలస్తాము...'' అంది సరస్వతి.

తనే మంచి గాజులు ఎన్నుకొని- '' అక్కా, ఇది బాగుండాది కదా?'' అని గౌరిని అడిగింది గౌరి.

''దీన్నంట వెయ్యమ్మా మా అక్కకు...''

''మ్మే... ఇప్పుడెందుకు నాకు గాజులు... నాకొద్దు నువ్వేసుకో...'' కసురుకున్నట్టుగా అంది గౌరి.

''పురుటికి పుట్టింటికొచ్చిన ఆడబిడ్డను వొట్టి చేతల్తో పంపీటం మర్యాద కాదక్కా! కనీసం ఈ మట్టిగాజుల్నైనా పెట్టకుండా నిన్ను ఊరికి పంపీటానికి నాకు మనసొప్పడం లేదు. వొద్దనకుండా ఏసుకో అక్కా...''

మౌనం వహించింది గౌరి.

''మోవ్, మా అక్కకు ఆ చేతికో డజను, ఈ చేతికో డజను గాజులూ వెయ్. ఇప్పుడే వొస్తాను...'' అంటూ డబ్బు తేవడానికి ఇంట్లోపలికి వెళ్ళింది సరస్వతి.

గౌరి చేతులకు గాజులేసింది- గాజులామె.

తన చేతులను చూసుకుంది గౌరి.

చేతులనిండా గాజులు... రంగు రంగుల గాజులు... మెరుస్తున్న గాజులు...

ఇవి బంగారు గాజులు కాకపోతేనేం... పసిడి మనసుతో వేయించిన గాజులు!

చేతుల్ని ఆడించింది గౌరి...గలగలమని శబ్ధమైంది...

ఆ శబ్ధంలో మిళితమై ఉన్న ప్రేమాభిమానాలు గౌరిని మురిపించాయి... మైమరిపించాయి...

*

"ఆకాశంలో గ్రహాలు ఎన్ని ఉన్నా వెలుగు నిచ్చేది సూర్యుడొక్కడే
లోకంలో మ్యారేజ్ బ్యూరోలు ఎన్ని ఉన్నా పెళ్ళి కుదిర్చేది కాకతీయ ఒక్కటే"

కాకతీయ మ్యారేజెస్ ప్రై. లిమిటెడ్
103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్మాస్ వెనుక,
అమీర్‌పేట్, హైదరాబాద్ - 500 073.
ఫోన్ : 040-2374 7777, 09396 999 999



శ్రీమతి & శ్రీ చిరంజీవి యలమంచి

FREE online registration & Free search

AN ISO 9001:2000 ORGANISATION
www.kaakateeya.com
www.telugumarriages.com
www.kannadamarriages.com
www.tamilmarriages.com

| | | | |
|---|---|---|---|
| అమీర్‌పేట్ | 098481 55222 | చెన్నై (అన్నానగర్) | 093839 99999 |
| కూకట్‌పల్లి | 093913 11444 | (చెన్నై) టి. నగర్ | 093400 99993 |
| ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ | 099855 47475 | (చెన్నై) పోరూర్ | 093855 99077 |
| దిల్‌సుఖ్‌నగర్ | 098485 66733 | (చెన్నై) తాంబరం | 093400 99993 |
| విజయవాడ | 093922 92939 | బెంగుళూరు | 093429 39345 |
| గుంటూరు | 098485 35375 | జయానగర్ | 093429 39343 |
| తెనాలి | 098480 31931 | మైసూరు | 093429 39342 |
| విశాఖపట్నం | 098481 63833 | కోయంబత్తూరు | 093457 94668 |
| రాజమండ్రి | 098485 35377 | సేలం | 093855 99066 |
| కాకినాడ | 098483 37378 | మధురై | 093603 35233 |
| ఖమ్మం | 093470 59988 | వెల్లూర్ | 093449 94400 |
| ఒంగోలు | 098487 11223 | తిరుచి | 098428 01111 |
| నెల్లూరు | 098481 97222 | పాండిచ్చేరి | 098421 27777 |
| తిరుపతి | 098485 35378 | ఈరోడ్ | 093855 99011 |
| కర్నూల్ | 093900 33815 | అనంతపూర్ | 093460 09348 |

www.kaakateeya.com